# బీఆర్‌ఎస్‌కు ఎన్‌ఆర్‌ఐల జై..

- పెద్దసంఖ్యలో బీజేపీ, కాంగ్రెస్ నేతలు సైతం..
- ధర్మపురి బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల సమక్షంలో చేరిక
- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన అమాత్యుడు



ధర్మారం: మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన ఎన్‌ఆర్‌ఐలు ఉదయ్ యాదవ్, పవన్ కుమార్‌రావు మద్దతుదారులు

ధర్మారం, నవంబర్ 15 : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్‌ఎస్‌కు అన్నివర్గాల నుంచి మద్దతు పెరుగుతున్నది. తాజాగా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలకేంద్రానికి చెందిన ఇద్దరు ఎన్‌ఆర్‌ఐలు ద్యాగేటి ఉదయ్‌కుమార్ యాదవ్, పూస్కూరు పవన్ కుమార్‌రావు కారు పార్టీకి జైకొట్టారు. వీరు అస్ట్రేలియాలోని ఓ కంపెనీలో పనిచేస్తున్నారు. బుధవారం ధర్మారంలో వారికి ధర్మపురి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొప్పుల వారిని అభినందించారు. అలాగే బీజేపీ యూత్ నేత పెరుమాండ్ల ప్రసాద్ (లడ్డూ), ఎన్‌ఆర్‌ఐలు మద్దతుదారులతో భారీ ర్యాలీ నిర్వహించి గౌతమ బుద్ధ ఫంక్షన్ హాలులో వారు గులాబీ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్‌కు చెందిన బొట్ల వనపర్తి మాజీ సర్పంచ్ దారవేణి ఓదెలు, జనసేన నుంచి నర్సింహులపల్లికి చెందిన 50 మంది కార్యకర్తలు, దొంగతుర్తికి చెందిన సుమారు 50 మంది పద్మశాలీలు బొమ్మారెడ్డిపల్లికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు ఎర్రవేణి ముత్యం రాజు, కాగా ఉదయం కరీంనగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో దొంగతుర్తి గ్రామానికి చెందిన జనసేన మండల బాధ్యుడు, గ్రామ యాదవ్ యూత్ అధ్యక్షుడు కొమ్మ పరమేశ్‌తో పాటు సుమారు 50 మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి మంత్రి కొప్పుల గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొప్పుల మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను మెచ్చే అన్ని పార్టీల నాయకులు బీఆర్‌ఎస్ వైపు చూస్తున్నారని చెప్పారు. ధర్మపురి గడ్డపై గులాబీ జెండా రెపరెపలాడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, గ్రామ సర్పంచ్ పూస్కూరు జితేందర్‌రావు, ప్యాక్స్ చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకట్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి,ఎంపీటీసీ–1 తుమ్మల రాంబాబు,బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్,పార్టీ మండల అధికార ప్రతినిధి గుర్రం మోహన్ రెడ్డి,ఆర్‌బీఎస్ జిల్లా సభ్యులు పూస్కూరు రామారావు, ఎగ్గెల స్వామి, మండల కోఆర్డినేటర్ పాకాల రాజయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు బాస తిరుపతిరావు, ఉప సర్పంచ్ ఆవుల లత పాల్గొన్నారు.

### వైభవంగా గోదావరి హారతి



గోదావరి నదికి హారతినిస్తున్న భక్తులు, దేవస్థాన సిబ్బంది

ధర్మపురి, నవంబర్ 15: కార్తీక మాసం సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో గోదావరి నదికి దేవస్థానం పక్షాన గోదావరి హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం రెండో రోజైన బుధవారం భక్తులు గోదావరి నదిలో స్నానాలచరించి కార్తీక దీపాలను వదిలారు. కార్తీకమాసం సందర్భంగా లక్ష్మీనర్సింహస్వామివారి ఆలయం నుంచి సాయంత్రం వేళలో దేవస్థాన సిబ్బంది మేళతాళాలతో గోదావరి నది వద్దకు చేరుకున్నారు. గోదావరి ఒడ్డున నదీమా తల్లికి పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం గోదావరికి హారతినిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోదావరిలో కార్తీక దీపాలను వదిలి భక్తి ప్రవత్తులను చాటుకున్నారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, రెనొవేషన్ కమిటీ సభ్యులు ఇందారపు రామన్న, వేదపండితులు బొజ్జ రమేశ్‌శర్మ, ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచారి, ముఖ్య అర్చకుడు నంబి శ్రీనివాసాచార్యులు, అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్‌కుమార్, సంపత్‌కుమార్, రాజగోపాల్, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వర్ సమక్షంలో పార్టీలో చేరిక

పెగడపల్లి, నవంబర్ 15: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన 50 మంది యువకులు బుధవారం ధర్మపురి బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కరీంనగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరగా, ఈశ్వర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు మాదారపు కరుణాకర్‌రావు, తాటిపాముల రాజు, బొమ్మెన స్వామి, గంద్ర ప్రవీణ్‌రావు, తోడేటి లోకేశ్‌యాదవ్, ఉయ్యాల రాజశేఖర్‌గౌడ్, కట్ల విష్ణు, గొల్లపల్లి సాగర్, బైర లింగయ్య, మక్కపల్లి మల్లేశం తదితరులున్నారు.

### పెగడపల్లికి చెందిన 50 మంది యువకులకు కండువా కప్పి ఆహ్వానం



బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి ఈశ్వర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న పెగడపల్లి యువకులు

## డాక్టరేట్ అవార్డు గ్రహీతకు సన్మానం

పెగడపల్లి, నవంబర్ 15: పెగడపల్లి మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన బొల్లం అశోక్ ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ పట్టా పొందగా, బుధవారం గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ ముద్దం అంజమ్మ–మల్లేశం, నాయకులు లక్ష్మణ్, మొగిలి పాల్గొన్నారు.

## గుండె పోటుతో లింగాపూర్ సర్పంచ్ శంకర్ మృతి



శంకర్ (ఫైల్)

పెగడపల్లి, నవంబర్ 15: లింగాపూర్ గ్రామ సర్పంచ్ ఈరెల్లి శంకర్ (50) బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. పని నిమిత్తం పెగడపల్లి మండల కేంద్రానికి వచ్చిన సర్పంచ్ శంకర్‌కు ఛాతిలో నొప్పిగా వస్తుందని, మిత్రులకు చెప్పడంతో వారు వెంటనే చికిత్స నిమిత్తం కరీంనగర్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. లింగాపూర్ సర్పంచ్ శంకర్ గుండెపోటుతో మృతి చెందడంపై పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## రూ.400కు సిలిండర్ కావాలంటే

# బీఆర్‌ఎస్‌కు ఓటెయ్యండి

ధర్మపురి/ధర్మపురి రూరల్, నవంబర్ 15: రాబోయే రోజుల్లో రూ.400కే గ్యాస్ సిలిండర్ కావాలంటే కారు గుర్తుకే ఓటెయ్యాలని బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ధర్మపురి పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోతో పాటు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. ధర్మపురి ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్నప్పటికీ గతం లో మాత్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ దీక్ష, పట్టుదలతో ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత మం త్రి ఈశ్వర్ కృషితో ధర్మపురికి ప్రత్యేక నిధులు కేటాయింపజేసి అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపారన్నారు. ప్రచారంలో జడ్పీటీసీ అరుణ, ఎంపీపీ చిట్టిబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమా ర్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్, వైస్ ఎంపీపీ గడ్డం మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు వేణు, అశోక్, యూనస్, అనంతుల విజయలక్ష్మి–లక్ష్మణ్, వొడ్నాల ఉమాలక్ష్మి–మల్లేశం, తరా ల కార్తీక్, కో ఆప్షన్ సభ్యులు అలీం, వసంత్, నాయకులు సంగి శేఖర్, ఇనుగంటి వెంకటేశ్వరరావు, భారతపు మం జుల–గుండయ్య, గడ్డం బాలరాజు తదితరులున్నారు..

### మా ఓటు కొప్పులకే.. రజకుల తీర్మానం

వెల్గటూర్, నవంబర్ 15: ధర్మపురి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు కిషన్‌రావుపేట గ్రామ రజక కుల సంఘ నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ మేరకు వారు తీర్మానం చేసి బుధవారం కొప్పుల ఈశ్వర్‌ను కరీంనగర్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో కలిసి సంబంధిత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రజకులకు మంత్రి కండువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ఏదునూరి నరసింహస్వామి, మాజీ సర్పం చ్ గుడికందుల సత్యనారాయణ, ఏదునూరి లచ్చయ్య, ఏదునూరి చందు, ద్యావనపల్లి వెంకటేశ్, ఏదునూరి కుమార్, కొల్లూరి నర్సింగం, రాయనర్సు, భూమయ్య, రాజయ్య బీఆర్‌ఎస్ నాయకులు తరాల్ల చంద్రయ్య, కుమ్మరి వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

### పెగడపల్లి మండలంలో

పెగడపల్లి, నవంబర్ 15: మండలకేంద్రం, ఆరవల్లి, ఐతుపల్లి, బతికపల్లి, వెంగళాయిపేట గ్రామాల్లో మంత్రి ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచులు మేర్గు శ్రీనివాస్, ఉప్పలంచ లక్ష్మణ్, జిట్టబోయిన కొండయ్య, చిందం సులోచన–తిరుపతి, కో–ఆప్షన్ సభ్యుడు రహీం, నాయకులు మడిగెల తిరుపతి, పలుమారు విజయ్‌యాదవ్, షేక్ హైదర్ షకీల్, పొనుగోటి శాంతపురావు, బొమ్మెన శంకర్, గోలి సంజీవరెడ్డి, బోగ లక్ష్మీనారాయణ, మనోహర్, శ్రీనివాస్, మల్లేశం, రాజయ్య, చందు, సత్యనారాయణరావు, శేఖర్, లచ్చయ్య, సత్యం, పద్మ, లక్ష్మి, జమున, గంగవ్వ పాల్గొన్నారు.



వెల్గటూర్: కొప్పులతో రజక సంఘం నాయకులు

### శ్రీరాములపల్లిలో..

గొల్లపల్లి, నవంబర్ 15: శ్రీరాములపల్లిలో సర్పంచ్ నేరెళ్ల గంగా రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, మళ్లీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ కృషి తోనే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నామన్నారు. ప్రతీ కుల సంఘ భవనానికి నిధులు, వీధి వీధికి సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణంతో పాటు గ్రామంలోని ప్రధాన రహదారిలో సెంటర్ లైటింగ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయగా పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే మళ్లీ ఈశ్వర్‌నే ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జలంధర్, సర్పంచ్ గంగా రెడ్డి, మండల కోఆర్డీనేటర్ గంగాధర్, ప్యాక్స్ అధ్యక్షుడు మాధవరావు, యూత్ కో ఆర్డినేటర్ రాంచందర్ రెడ్డి, శోభన్, గంగారెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గొల్లపల్లి: వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

### కప్పారావుపేట, పాతగూడుర్‌లో

వెల్గటూర్, నవంబర్ 15: వెల్గటూర్ మండలంలోని కప్పారావుపేట, ఎండపల్లి మండలంలోని పాతగూడుర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు గాజుల రాకేశ్, సర్పంచులు దావుల నీల–లక్ష్మణ్, ఉప సర్పంచ్ బత్తిని భరత్, ఎంపీటీసీ మైగల రాజేశ్వరి–సత్యం, నాయకులు చొప్పదండి బుచ్చిలింగం, గౌరి చిరంజీవి, గాజుల భానేశ్, ఎర్రం రాము, కొలకాని సత్తయ్య, బత్తిని నాగరాజ్, గాజుల సురేశ్, ఎర్రం కిశోర్, బీ నర్సయ్య తదితరులున్నారు.